నిజాయితీ చాటుకున్న108 సిబ్బంది



నగదు, మొబైల్, బైక్ తాళం చెవిని బాధితుడి బంధువుకు అందజేస్తున్న 108 సిబ్బంది

హైదరాబాద్ సిటీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): స్పృహతప్పి పడిపోయిన ఓ వ్యక్తి విషయంలో 108 సిబ్బంది నిజాయతీ చాటుకున్నారు. ఓ వ్యక్తి ఎర్రగడ్డ బ్రిడ్జి మీద బైక్ అదుపుతప్పి పడిపోయాడు. సమాచారం అందుకున్న అమీర్‌పేట్ 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన తిరుపతయ్యను ఆస్పత్రికి తరలించారు. స్పృహలో లేని బాధితుడి వద్ద రూ.68,500 నగదు ఉంది. ఆ నగదును, మొబైల్, బైక్ తాళం చెవిని అతని బంధువులకు నిజాయితీగా అప్పగించిన 108 సిబ్బంది ఎస్.వెంకటేష్, వెంకటరమణను పలువురు అభినందించారు.



అయోధ్య రామమందిరం నమూనాలో తయారైన కారు

రామమందిరం ఆకారంలో కారు

● పాతబస్తీకి చెందిన సుధాకర్ సృష్టి

మదీన, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో బహదూర్‌పురా సుధాకార్స్ మ్యూజియంలో రామ మందిరం నమూనాలో కారును రూపొందించారు. వినూత్న కార్ల రూపకర్త సుధాకర్ పాతబడిన మెటాడోర్ వాహనం రూపురేఖలు మార్చి కదిలే రామమందిరాన్ని తయారు చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మందిరాన్ని పోలి ఉండే వాహనం 22 ఫీట్ల పొడవు, 26 ఫీట్ల ఎత్తులో ఉంటుందని. రెండు రోజుల్లో పనులు పూర్తయి సందర్శకులకు అందుబాటులోకి వస్తుందని, డ్రైవర్ మాత్రమే కూర్చునేలా తయారు చేశామని, గంటకు 60కి.మీ వేగంతో నడుస్తుందని చెప్పారు.

జైపాల్‌రెడ్డి కృషి వల్లే మెట్రో మంజూరైంది

● మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నగరానికి మెట్రో రైలు ప్రాజెక్టు మంజూరు చేయించేందుకు కేంద్ర మాజీ మంత్రి, దివంగత నేత జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం నెక్లెస్‌రోడ్డులోని స్ఫూర్తిస్థల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ మెట్రో ప్రాజెక్టుకు అప్పటి కేంద్ర మంత్రిగా వయెబులిటీ గ్యాప్ ఫండింగ్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మెట్రో ప్రాజెక్టులకు స్టాండర్డ్ గేజ్ అవసరమని తాను ఇచ్చిన ప్రజెంటేషన్‌కు మార్గనిర్దేశనం చేశారని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి పట్టుదల కారణంగానే నగరానికి మెట్రో ప్రాజెక్టు మంజూరైందని చెప్పారు.



కేంద్ర మాజీ మంత్రి, దివంగత నేత జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆయన సమాధి వద్ద నివాళ్లు అర్పిస్తున్న బీఆర్ఎస్ నేత, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నల్లమందు అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

జవహర్‌నగర్, 16 (ఆంధ్రజ్యోతి): గుట్టు చప్పుడు కాకుండా నల్లమందు అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సీతారామ్ తెలిపిన వివరాల ప్రకారం.. పద్మశాలి టౌన్‌షిప్‌లో నల్లమందుతో అనుమానా స్పదంగా కనిపించడంతో జవహర్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారించగా ఉత్తర్‌ప్రదేశ్, ఫరిదాబాద్‌కు చెందిన మహమ్మద్ రహీం(28)గా గుర్తించారు. అతని వద్ద ఉన్న 44 గ్రాముల నల్లమందును విక్రయించేదుకు వచ్చానని నిందుతుడు ఒప్పుకోవడంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.



ప్రభుత్వ ఆస్పత్రికి వీల్ చైర్ అందజేస్తున్న బీఎస్ఎస్ ప్రసాద్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి

ప్రభుత్వ ఆస్పత్రికి వీల్ చైర్ అందజేత

ఎర్రగడ్డ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ్ నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తెలంగాణ విద్యుత్ శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బీఎస్ఎస్ ప్రసాద్ వీల్ చైర్‌ను ఉచితంగా అందజేశారు. బీఎస్ఎస్ ప్రసాద్ మంగళవారం ఆస్పత్రిలోని సివిల్ సర్జన్ డాక్టర్ రమణ రాణికి వీల్ చైరును అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్ సౌధా అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది విజయకుమారి, అన్నా మేరీ, నవ్యరాణి, ఎల్లయ్య, స్థానిక నాయకులు సర్వేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి, కనుమ సందర్భంగా రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు చెబుతున్న స్థానికులు

- యూసుఫ్‌గూడ, జనవరి 16(ఆంధ్రజ్యోతి)



ఎర్రగడ్డలో గాలిపటాలను ఎగరవేస్తున్న మొహమ్మద్ అసదుద్దీన్, కాంగ్రెస్ నాయకులు



కృష్ణనగర్‌లో ఓ బిల్డింగ్‌పైన పతంగులు ఎగరేస్తున్న స్నేహితులు



ఎర్రగడ్డలో గాలిపటాలను ఎగరవేస్తున్న యువకులు

సంక్రాంతి ఆనందాల కేళి

● గాలిపటాలు ఎగరవేసిన యువకులు, పిల్లలు ● ఇళ్ల ముందు ఆకట్టుకున్న ముగ్గులు, గొబ్బెమ్మలు

ఎర్రగడ్డ/యూసుఫ్‌గూడ/ఖైరతాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి, కనుమ పండగల సందర్భంగా మహిళలు ఇళ్ల ముందు అందంగా ముగ్గులను తీర్చిదిద్ది గొబ్బెమ్మలతో అలంకరించారు. చిన్నపిల్లలు మొదలుకొని యువకులు, వృద్ధుల వరకు గాలిపటాలను ఎగరవేస్తూ ఆనందోత్సాహాల మధ్య గడిపారు. భవనాల పైన డీజేలను ఏర్పాటు చేసుకుని యువకులు కేరింతలు కొడుతూ గాలిపటాలు ఎగరవేశారు.

ఎర్రగడ్డలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అజారుద్దీన్ కుమారుడు అసదుద్దీన్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గాలిపటాలను ఎగరవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి మొహసిన్ ఖురేసి, పెగడ ఆకాష్, సుధాకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీవీ మార్గంలోని పీపుల్స్‌ప్లాజాలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఫౌండేషన్ నిర్వాహకురాలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి ఈ సందర్భంగా చిన్నారులకు గాలిపటాలను పంపిణీ చేశారు. గాలి పటాలు ఎగరవేస్తూ కాంగ్రెస్ నాయకులు సందడి చేశారు.



యూసుఫ్‌గూడ పోలీస్‌లైన్ గ్రౌండ్‌లో గాలిపటం ఎగరవేస్తున్న ఓఆర్‌జీ పి.వి.రవిశేఖర్‌రెడ్డి



పీపుల్స్‌ప్లాజాలో పతంగులు ఎగరవేస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి, నాయకులు

చివరి దశలో దరఖాస్తుల డేటా ఎంట్రీ

● నేటితో ముగియనున్న గడువు



ఖైరతాబాద్ మున్సిపల్ కార్యాలయంలో డేటా ఎంట్రీ చేస్తున్న ఆపరేటర్లు

ఖైరతాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ పరిధిలో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ దాదాపు చివరి దశలో ఉంది. స్వయం సహాయక గ్రూపు మహిళలు, వారి కుటుంబీకులతో పాటు పలు కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులతో జీహెచ్ఎంసీ కార్యాలయంలో సర్కిళ్లవారీగా విడివిడిగా డేటా ఎంట్రీలు చేపట్టగా కొన్ని ఇతర ప్రాంతాల్లో సైతం ఎంట్రీలు జరిగాయి. ఈ జోన్ పరిధిలో అభయహస్తం కింద 3,29,683 దరఖాస్తులు రాగా ఇతర వాటికోసం 98,267 దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం అభయహస్తం దరఖాస్తులను మాత్రమే డేటా ఎంట్రీ చేశారు. జోన్ పరిధిలో ఖైరతాబాద్ సర్కిల్‌లో 34,450 అభయహస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తవగా జూబ్లీహిల్స్ సర్కిల్‌లో వచ్చిన 45,600 దరఖాస్తులను పూర్తి చేశారు. ఇక కార్వాన్ సర్కిల్‌లో 89,400 దరఖాస్తులు, మెహదీపట్నం సర్కిల్‌లో 87,399 దరఖాస్తులు, గోషామహల్ సర్కిల్‌లో 64,621 దరఖాస్తులు వచ్చాయి.

తప్పులు దొర్లకుండా సూపర్‌చెక్‌లు..

ఈజోన్‌లో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిళ్ల డేటా ఎంట్రీ శుక్రవారం నాటికి ముగిసాయి. ఇతర సర్కిళ్ల పని ఈ నెల 17 లోపు ముగించేందుకు కృషి చేస్తున్నాం. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి ప్రతి సర్కిల్‌కు ఒక స్పెషల్ అధికారిని నియమించగా టీం లీడర్లు, ఉపకమిషనర్ల సహకారంతో పనులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకున్నాం. సీజీజీ సంస్థతో తరచూ అనుసంధానం చేసుకుంటూ ఆపరేటర్లందరికీ లింక్ లభించేలా ఏర్పాట్లు చేశాం. కొన్ని సమయాల్లో సర్వర్లు ఇబ్బంది పెట్టినా, అదనపు కెపాసిటీని కల్పిస్తూ ముందుకు వెళ్లాం. ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు డేటా ఎంట్రీ పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. డేటా ఎంట్రీ ఆపరేటర్ల పనితీరుపై సూపర్ చెక్ చేస్తూ వారి పనితీరును పర్యవేక్షించాం. తప్పులు దొర్లకుండా ఖచ్చితంగా దరఖాస్తుదారులు పొందుపరచిన సమాచారాన్ని ఆన్‌లైన్ చేశాం.

- వెంకటేష్ ధోత్రే, జోనల్ కమిషనర్

అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు

● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

● బోరబండకు చేరిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

బోరబండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలను అందిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనం బోరబండ డివిజన్‌కు వచ్చిన సందర్భంగా కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు డివిజన్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్, నాయకులు షర్మిలా జాదవ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



బోరబండలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

పర్యాటక రంగానికి ఊతమిస్తున్న భారత్ గౌరవ్ రైళ్లు

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): 'భారత్ గౌరవ్ రైళ్లు భారతీయ సాంస్కృతిక, చారిత్రాత్మక కేంద్రాలను సందర్శించేందుకు పర్యాటకులకు సేవలందిస్తున్నాయి. గతేడాది 24 రాష్ట్రాల్లో భారత్ గౌరవ్ రైళ్లు 172 ట్రిప్పులతో 96,491 మంది పర్యాటకులను కోరుకున్న ప్రదేశాలకు తీసుకువెళ్లి తిరిగి గమ్యస్థానాలకు చేర్చినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్', 'దేఖో అప్నాదేశ్' కార్యక్రమాలకు అనుగుణంగా రైల్వే అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీరామ్- జానకి యాత్ర, శ్రీజగన్నాథ్ యాత్ర, గర్వి గుజరాత్ పర్యటన, అంబేడ్కర్ సర్క్యూట్, ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రసిద్ధ కేంద్రాలను సందర్శించేందుకు భారత్ గౌరవ్‌యాత్ర రైళ్లలో ప్రత్యేక ప్యాకేజీలను అందిస్తున్నారు. విజ్ఞాన, వినోద యాత్రల ప్యాకేజీలో భాగంగా అవసరమైన ప్రాంతాలకు బస్సుల్లో తీసుకువెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విహారయాత్రలు, హోటళ్లలో వసతి సౌకర్యం, టూర్ గైడ్‌లు, భోజనం తదితర సౌకర్యాలను సమకూరుస్తున్నారు. భారత్ గౌరవ్ రైలు పథకంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కోచ్‌లను రైల్వే అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. మరిన్ని వివరాలకు పర్యాటకులు https://www.irctourism.com/bharatgaurav వెబ్‌సైట్‌ను సందర్శించాలని రైల్వే అధికారులు సూచించారు.

'మాక్సివిజన్' ఆస్పత్రిలో ఆర్మీ సిబ్బందికి ఉచితంగా పరీక్షలు

హైదరాబాద్ సిటీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మాక్సివిజన్ సూపర్ స్పెషాల్టీ కంటి ఆస్పత్రిలో గురువారం నుంచి ఈ నెల 31 వరకు ఆర్మీ సిబ్బందికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. సోమాజిగూడ, అత్తాపూర్, బేగంపేట, మాదాపూర్, కూకట్‌పల్లి, మదీనాగూడ, ఏఎస్‌రావునగర్, దిల్‌సుఖ్‌నగర్, సంతోష్‌నగర్, కొత్తపేట, తార్నాక, వరంగల్, మణికొండ ప్రాంతాల్లోని తమ ఆస్పత్రుల్లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని, ఆంధ్రప్రదేశ్‌లోని తమ ఆస్పత్రుల్లో కూడా పరీక్షలు నిర్వహిస్తారని ప్రకటనలో పేర్కొన్నాయి.

విలన్లకు మహా నేతల పేర్లా..!

● అభ్యంతరం వ్యక్తం చేసిన ఏఐవైఎఫ్

హైదరాబాద్ సిటీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు కారం సినిమాలో విలన్లకు కారల్ మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అధ్యక్ష, కార్యదర్శులు వలి ఉల్లాఖాద్రీ, కె.ధర్మేంద్ర మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సినిమా దర్శకుడు త్రివిక్రమ్‌కు మతిభ్రమించిందని, శ్రామిక వర్గ నేతల పేర్లు విలన్లకు పెట్టి సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన మహా మేధావి అని, దాస్ కేపిటల్ రచించి శ్రామిక వర్గ విముక్తికి జీవితం ధారపోశారని అన్నారు. మార్క్సిజంతో రష్యాలో విప్లవాన్ని విజయవంతం చేసిన ఘనత లెనిన్‌దని అన్నారు. అలాంటి మహా నేతల పేర్లు సినిమాలో విలన్లకు పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని, ఇందుకు త్రివిక్రమ్, హీరో మహేష్‌బాబులు బహిరంగ క్షమాపణ చెప్పాలని, పేర్లను వెంటనే తొలగించేలా సెన్సార్ బోర్డు చర్యలు చేపట్టాలని వారు కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. 11కేవీ అరోరా కాలనీ, ఏఓయూ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంట వరకు, 11కేవీ టైమ్స్ ఆఫ్ ఇండియా, రోడ్ నెంబర్ 22 ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 11కేవీ ఐఓఏ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, ఆంధ్రజ్యోతి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

జూపార్కులో సందర్శకుల సందడి

మదీన, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ నేపథ్యంలో మంగళవారం పాతబస్తీలోని పలు పర్యాటక స్థలాలు సందర్శకులతో కళకళలాడాయి. నగరం నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా సందర్శకులు వచ్చారు. సుమారు 23 వేల మంది జూను తిలకించారు. జూపార్కు సమీపంలోని సుధాకార్స్ మ్యూజియానికి కూడా పెద్దసంఖ్యలో జనం తరలివచ్చారు.



జూపార్కులో కిటకిటలాడుతున్న సందర్శకులు

హిల్స్‌రోడ్లపై ఖరీదైన కారు విన్యాసాలు

● ఎక్స్‌లో పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు

బంజారాహిల్స్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఖరీదైన కారులో హిల్స్‌రోడ్లపై విపరీతమైన శబ్దాలు చేస్తూ ప్రమాదకరంగా డ్రైవింగ్ చేయడంపై నెటిజన్లు ఎక్స్‌లో పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నెల 5న లాంబోరిగిని కారు(టీఎస్ 09 జీడీ 9777)ను డ్రైవర్ హిల్స్ రోడ్లపై పెద్ద శబ్దాలు చేసుకుంటూ ప్రమాదకరంగా నడిపాడు. ఓ నెటిజన్ ఈ కారు వీడియోను తీసి ఎక్స్ వేదికగా నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. కారు మాత్రమే నీది.. రోడ్డు కాదు అంటూ కామెంట్ చేశాడు. ఈ ట్వీట్‌ను ఆధారంగా చేసుకొని సుమోటోగా కేసు నమోదు చేయాలని పశ్చిమ మండల డీసీపీ జూబ్లీహిల్స్ పోలీసులను ఆదేశించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని కారు నడిపింది ఎవరా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



నెటిజన్ ఎక్స్‌లో ఫిర్యాదు చేసింది ఈ కారుపైనే..

పబ్ సిబ్బంది రౌడీయిజం

● యువకులపై బీర్ బాటిల్.. కత్తితో దాడి

● ఇద్దరికి తీవ్రమైన గాయాలు

బంజారాహిల్స్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): పబ్‌లో పనిచేసే బౌన్సర్లు, డీజే సిబ్బంది రెచ్చిపోయారు. పార్టీకి వచ్చిన ఆరుగురితో వాగ్వాదానికి దిగి బీర్ బాటిల్‌తో దాడి చేశారు. భయపడి పారిపోతున్న యువకులను వెంబడించి మరీ తీవ్రంగా కొట్టారు. ఓ యువకుడిని కత్తితో పొడవటంతో తీవ్రంగా గాయపడ్డాడు. బహదూర్‌పురకు చెందిన షేక్ నవీద్ అలియాస్ షేక్ మసీయుద్దీన్ రియల్ ఎస్టేట్ వ్యాపారి. తన స్నేహితుడు అజార్ జన్మదినం పురస్కరించుకొని అబ్బాజ్, అర్బాజ్ ఖాన్ తదితర ఆరుగురు బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 14 ఆఫ్టర్ 9 పబ్‌కు వెళ్లారు. అజార్ పేరును స్క్రీన్ పై వేయడంతో పాటు పాట ప్లే చేయాలని వారు కోరారు. కానీ, డీజే సిబ్బంది వినిపించుకోలేదు. దీంతో వాదన జరిగింది. అక్కడే ఉన్నకొంతమంది బౌన్సర్లు ఆరుగురిని బయటకు నెట్టేశారు. ఓ బౌన్సర్ బీరు బాటిల్ విసరగా అజార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆరుగురు కలిసి ద్విచక్రవాహనాలపై పబ్ నుంచి కేబీఆర్ పార్కు వైపు వెళ్తుండగా రాంగ్ రూటులో వచ్చిన డీజే సిబ్బంది అడ్డుకున్నారు. ఆరుగురిని తీవ్రంగా కొట్టారు. పబ్ సిబ్బందిలో ఒకరు కత్తితో షేక్ నవీద్ ఛాతిపై పొడిచాడు. తీవ్రంగా గాయపడ్డ నవీద్‌ను, అజార్‌ను ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు పబ్ నిర్వాహకులపై సెక్షన్ 307, 324 ఐపీసీ రెడ్ విత్ 34 కింద కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భార్య ప్రియుడిపై దాడి.. నిందితుడికి రిమాండ్

బోరబండ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): భార్యతో సహజీవనం చేస్తున్న వ్యక్తిపై పెట్రోల్ పోసి చంపేందుకు యత్నించిన వ్యక్తిని బోరబండ పోలీస్‌లు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన ఓ వ్యక్తి భార్యతో మూసాపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ చింతకింది విజయ్ కుమార్(34) కొంత కాలంగా సహజీవనం చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న సదరు మహిళ భర్త ఈ నెల 11న రాత్రి వినయ్‌కుమార్ నివాసముండే కళ్యాణ్ నగర్‌లోని సాయి బాలాజీ అపార్ట్‌మెంట్‌కు వెళ్లి పెట్రోల్ బాటిల్‌తో దాడి చేశాడు. అపార్ట్‌మెంట్ వాసులు అడ్డుకోవడంతో మహిళ భర్త అక్కడి నుంచి పారిపోయాడు. వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బోరబండ ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌ఓ బి.భూపాల్ గౌడ్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

బోరబండ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సిరిసిల్ల ప్రాంతానికి చెందిన సమీర్(36) కొంత కాలంగా బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంజయ్ నగర్‌లో అద్దె ఇంట్లో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. కుటుంబ కలహాలకు ఆర్థిక ఇబ్బందులు తోడవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న బోరబండ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లీపిల్లల అదృశ్యం



అదృశ్యమైన తల్లీపిల్లలు

బర్కత్‌పుర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైంది. చిక్కడపల్లికి చెందిన సునీత(39)కు సాయికృష్ణతో వివాహమైంది. వీరికి ముగ్గురు పిల్లలు మౌనిష్(7), త్రిలోచన్(9), చైత్ర(11). సునీత భర్తతో గొడవపడి గతంలో పుట్టింటికి వెళ్లగా తల్లిదండ్రులు సర్దిచెప్పి పంపించారు. మళ్లీ గొడవపడి గాంధీనగర్ లంకలో ఉంటున్న తమ్ముడి ఇంటికి వెళ్లింది. ఈ నెల 9న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పిల్లలను తీసుకొని కనిపించకుండా పోయింది. వారి ఆచూకీ లభించకపోవడంతో సోదరుడు వినయ్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అతిగా మద్యం తాగి ప్రైవేట్ ఉద్యోగి మృతి

బర్కత్‌పుర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అతిగా మద్యం తాగి ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరి ఖనికి చెందిన మహిపాల్‌రెడ్డి(45) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులో ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగరీత్యా నగరానికి వచ్చాడు. లింగంపల్లి చౌరస్తా వద్ద వైన్‌షాపులో అతిగా మద్యం తాగి కాచిగూడ చప్పల్‌బజార్ ఎస్‌వీఎస్ ఆస్పత్రి ఎదుట రోడ్డుపై పడిపోయాడు. అపస్మారక స్థితికి చేరుకొని చనిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364

పార్లమెంట్ టికెట్ స్థానికులకే కేటాయించాలి

● కంటోన్మెంట్ బోర్డ్ వార్డ్-8 అధ్యక్షుడు కిరణ్ కుమార్



కిరణ్ కుమార్

తిరుమలగిరి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో స్థానికులకే టికెట్ కేటాయించాలని కంటోన్మెంట్ బోర్డ్ వార్డ్-8 అధ్యక్షుడు కిరణ్ కుమార్ ముదిరాజ్ బీజేపీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బొల్లారంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు మల్కాజ్‌గిరి పార్లమెంట్‌కు పోటీ చేయడానికి తహ తహ లాడుతున్నారన్నారు. బీజేపీ లో చురుకైన పాత్ర పోషించుతున్న స్థానిక నాయకులకు మాత్రమే టికెట్ కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ను కోరారు.



చేవెళ్ల లోక్‌సభ సభ్యుడు జి.రంజిత్‌రెడ్డి మంగళవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌తో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని రైల్వే పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. -సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి



శ్రీ గణేష్‌ను ఆహ్వానిస్తున్న నాగనేని సరిత

దీపోత్సవానికి శ్రీ గణేష్‌కు ఆహ్వానం

తిరుమలగిరి జనవరి 16 (ఆంధ్రజ్యోతి): లాల్‌బజార్‌లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 22న జరగనున్న దీపోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయాలని వార్డ్-7 బీజేపీ సీనియర్ నాయకురాలు నాగనేని సరిత బీజేపీ కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి శ్రీ గణేష్‌ను పికెట్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి కోరారు. సభ్యులు నీరజ్, ప్రేమ్, రాజేందర్ సింగ్, అమిత్, రాజేందర్, చందు పాల్గొన్నారు.

పర్యాటక రంగానికి ఊతమిస్తున్న భారత్ గౌరవ్ రైళ్లు

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): 'భారత్ గౌరవ్ రైళ్లు భారతీయ సాంస్కృతిక, చారిత్రాత్మక కేంద్రాలను సందర్శించేందుకు పర్యాటకులకు సేవలందిస్తున్నాయి. గతేడాది 24 రాష్ట్రాల్లో భారత్ గౌరవ్ రైళ్లు 172 ట్రిప్పులతో 96,491 మంది పర్యాటకులను కోరుకున్న ప్రదేశాలకు తీసుకువెళ్లి తిరిగి గమ్యస్థానాలకు చేర్చినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్, 'దేఖో అప్నాదేశ్ కార్యక్రమాలకు అనుగుణంగా రైల్వే అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీరామ్-జానకి యాత్ర, శ్రీజగన్నాథ్ యాత్ర, గర్వి గుజరాత్ పర్యటన, అంబేద్కర్ సర్క్యూట్, ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రసిద్ధ కేంద్రాలను సందర్శించేందుకు భారత్ గౌరవ్‌యాత్ర రైళ్లలో ప్రత్యేక ప్యాకేజీలను అందిస్తున్నారు. విజ్ఞాన, వినోద యాత్రల ప్యాకేజీలో భాగంగా అవసరమైన ప్రాంతాలకు బస్సుల్లో తీసుకువెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విహారయాత్రలు, హోటళ్లలో వసతి సౌకర్యం, టూర్ గైడ్‌లు, భోజనం తదితర సౌకర్యాలను సమకూరుస్తున్నారు. భారత్ గౌరవ్ రైలు పథకంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కోచ్‌లను రైల్వే అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. మరిన్ని వివరాలకు పర్యాటకులు https://www.irctctourism.com/bharatgaurav వెబ్‌సైట్‌ను సందర్శించాలని రైల్వే అధికారులు సూచించారు.

పతంగుల దుకాణం వద్ద వివాదం..

● ముగ్గురి అరెస్ట్

సనత్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పతంగుల దుకాణం దగ్గర తలెత్తిన వివాదం రెండు బస్తీల మధ్య గొడవకు దారితీసింది. గొడవకు కారకులైన ముగ్గురిని సనత్‌నగర్ పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదివారం రాత్రి సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హరినగర్‌లో చోటుచేసుకున్న ఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. హరినగర్‌లో ఉన్న పతంగుల దుకాణం వద్దకు రామారావునగర్‌కు చెందిన యువకులు సాయంత్రం 6 గంటలకు వచ్చి పతంగులు కొంటున్న సమయంలో దుకాణం వద్దే గుట్కాలు నమిలి ఉమ్మడంతో అక్కడున్నవారికి వీరితో మాట మాట తలెత్తింది. కాగా గొడవ వీరి మధ్య పెరుగుతుండగా చుట్టుపక్కల వారి జోక్యంతో అప్పటికి పరిస్థితి సద్దుమణిగింది. జరిగిన ఘటనను మనసులో పెట్టుకున్న ముగ్గురు యువకులు రాత్రి 7.30 గంటలకు పదుల సంఖ్యలో అల్లరి మూకలతో వచ్చి పతంగుల దుకాణం వద్ద పెద్ద ఎత్తున గొడవకు దిగారు. ఈ గొడవల్లో పలువురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సనత్‌నగర్ పోలీసులు హరినగర్‌కు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. స్థానికులు ఇచ్చిన సమాచారం, వీడియోలు ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు నిఖిల్, అబ్బాస్, సల్మాన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అనుమానస్పద స్థితిలో ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సౌమ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ అనంతపురం జిల్లా కదిరి గ్రామానికి చెందిన వంశీ(23) ఎంసీఏ చదువు పూర్తి చేశాడు. నెలన్నర క్రితం జావా శిక్షణ పూర్తి చేయడానికి సికింద్రాబాద్ వచ్చాడు. వెస్ట్ మారేడ్‌పల్లిలో ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా ఉంటున్న అక్క, బావ వద్దకు వచ్చాడు. వారి వద్ద వసతి లేకపోవడంతో మారేడ్‌పల్లిలోని రెడ్డి బాయ్స్ హాస్టల్‌లో చేరాడు. ఈ క్రమంలో ఓ ప్రైవేటు లోన్ రికవరి ఏజెన్సీలో పనిచేస్తున్నాడు. సంక్రాంతికి మూడు రోజులు సెలవులు రావడంతో హాస్టల్‌లో అతనితో పాటు ఉంటున్న మరో యువకుడు ఊరెళ్లాడు. దగ్గరలో ఉన్న అక్క, బావ దగ్గరికి సోమవారం వెళ్లి భోజనం చేసి తిరిగి హాస్టల్‌కు చేరకున్నాడు. అదే రోజు రాత్రి ఊరికి వెళ్లిన యువకుడు తిరిగి వచ్చాడు. లోపల నుంచి డోర్ వేసుకొని ఉండడంతో పక్క రూమ్‌లో నిద్రపోయాడు. తెల్లవారు జామున డోర్ కొట్టినప్పటికీ తీయకపోవడంతో కిటికీలో నుంచి చూశాడు. వంశీ ఫ్యాన్‌కు శాలువాతో ఉరి వేసుకున్నాడు. మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు హాస్టల్ నిర్వాహకులు సమాచారం అందించారు. ఆర్థిక ఇబ్బందులా.. ప్రేమ వ్యవహారమా.. ఉద్యోగం వెతుకులాటలో భాగంగా మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

మియాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ మెట్రోస్టేషన్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ 6వఫేజ్‌కు చెందిన ఎం.వెంకన్న కుమారుడు ప్రవీణ్(18) బైక్‌పై మియాపూర్ వెళ్తున్నాడు. మియాపూర్ మెట్రోస్టేషన్ పిల్లర్ నెంబర్ 617 వద్ద మంగళవారం రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని బైక్‌పై వచ్చిన ప్రవీణ్ ఢీకొనడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. స్థానికులు అతన్ని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మధ్యలో మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డివైడర్‌పై పడి వ్యక్తి మృతి

హయత్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు డివైడర్‌పై పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దఅంబర్‌పేట్‌లోని వినాయకనగర్ కాలనీలో శ్యామల వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. వెంకట్‌రెడ్డి(43) కూలీ పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం పనిమీద హయత్‌నగర్‌కు వచ్చాడు. తిరిగి సాయంత్రం 6.30 గంటలకు బైక మీద పెద్ద అంబర్‌పేట్ వైపునకు వెళ్తుండగా జాతీయ రహదారిపైన సంగం హోటల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి అడ్డం వచ్చాడు. వెంకట్‌రెడ్డి ఆ వ్యక్తిని ఢీ కొట్టి రోడ్డు పక్కనే ఉన్న డివైడర్‌పై పడి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హయత్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వెంకట్‌రెడ్డిని సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వెంకట్‌రెడ్డి మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



బిల్డింగ్‌పైన పతంగులు ఎగరేస్తున్న స్నేహితులు



గాలిపటాలను ఎగురవేస్తున్న యువకులు

సంక్రాంతి ఆనందాల కేళి

● గాలిపటాలు ఎగరవేసిన యువకులు, పిల్లలు

సంక్రాంతి వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి, కనుము పండగల సందర్భంగా మహిళలు ఇళ్ల ముందు అందంగా ముగ్గులను తీర్చిదిద్ది గొబ్బెమ్మలతో అలంకరించారు. చిన్నపిల్లలు మొదలుకొని యువకులు, వృద్ధుల వరకు గాలిపటాలను ఎగురవేస్తూ ఆనందోత్సాహాల మధ్య గడిపారు. భవనాల పైన డీజేలను ఏర్పాటు చేసుకుని యువకులు కేరింతలు కొడుతూ గాలిపటాలను ఎగురవేశారు.
-జోన్ బృందం, సికింద్రాబాద్



పండగ సందర్భంగా మోండా మార్కెట్‌లో మటన్ కొనుగోళ్లు చేస్తున్న వినియోగదారులు



సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఎంసీఆర్ ప్రజాసేవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు ఎం.చంద్రశేఖర రావు చిలకలగూడ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేశారు.
- చిలకలగూడ, ఆంధ్రజ్యోతి

రామమందిరం ఆకారంలో కారు

● పాతబస్తీకి చెందిన సుధాకర్ సృష్టి

మదీన, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో బహదూర్‌పురా సుధాకార్స్ మ్యూజియంలో రామమందిరం నమూనాలో కారును రూపొందించారు. వినూత్న కార్ల రూపకర్త సుధాకర్ పాతబడిన మెటాడోర్ వాహనం రూపురేఖలు మార్చి కదిలే రామమందిరాన్ని తయారుచేశారు. ఈ సందర్భంగా సుధాకర్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ మందిరాన్ని పోలి ఉండే వాహనం 22 ఫీట్ల పొడవు, 26 ఫీట్ల ఎత్తులో ఉంటుందని. దీనికోసం ఇనుము, ఫైబర్, గ్లాస్, మెటల్‌ను ఉపయోగించామని తెలిపారు. వాహనం తయారీకి నలుగురు కార్మికులు నిరంతరం పనిచేసినట్టు తెలిపారు. రెండు రోజుల్లో పనులు పూర్తయి సందర్శకులకు అందుబాటులోకి వస్తుందని, డ్రైవర్ మాత్రమే కూర్చునేలా తయారుచేశామని, గంటకు 60 కి.మీ వేగంతో నడుస్తుందని చెప్పారు. ప్రస్తుతం రంగులు అద్దుతున్నామని, భజనలు, భక్తి గీతాలు వినిపించడానికి సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశామని, త్వరలో ఎగ్జిబిషన్‌లో ప్రదర్శిస్తామని సుధాకర్ తెలిపారు.



అయోధ్య రామమందిరం నమూనాలో తయారైన కారు



జూపార్కులో కిటకిటలాడుతున్న సందర్శకులు

జూపార్కులో సందర్శకుల సందడి

మదీన, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ నేపథ్యంలో మంగళవారం పాతబస్తీలోని పలు పర్యాటక స్థలాలు సందర్శకులతో కళకళలాడాయి. నగరం నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా సందర్శకులు వచ్చారు. సుమారు 23 వేల మంది జూను తిలకించారు. జూపార్కు సమీపంలోని సుధాకార్స్ మ్యూజియానికి కూడా పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు.

విలన్లకు మహా నేతల పేర్లా...!

అభ్యంతరం వ్యక్తం చేసిన ఏఐవైఎఫ్

హైదరాబాద్ సిటీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గుంటూరు కారం సినిమాలో విలన్లకు కారల్ మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అధ్యక్ష, కార్యదర్శులు వలి ఉల్లాఖాద్రీ, కె.ధర్మేంద్ర మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సినిమా దర్శకుడు త్రివిక్రమ్‌కు మతిభ్రమించిందని, శ్రామికవర్గ నేతల పేర్లు విలన్లకు పెట్టి సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన మహా మేధావి అని, దాస్ కేపిటల్ రచించి శ్రామిక వర్గ విముక్తికి జీవితం ధారపోశారని అన్నారు. మార్క్సిజంతో రష్యాలో విప్లవాన్ని విజయవంతం చేసిన ఘనత లెనిన్‌దని అన్నారు. అలాంటి మహా నేతల పేర్లు సినిమాలో విలన్లకు పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని, ఇందుకు త్రివిక్రమ్, హీరో మహేష్‌బాబులు బహిరంగ క్షమాపణ చెప్పాలని, పేర్లను వెంటనే తొలగించేలా సెన్సార్ బోర్డు చర్యలు చేపట్టాలని వారు కోరారు.

అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు

● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

● బోరబండకు చేరిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

బోరబండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలను అందిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనం బోరబండ డివిజన్‌కు వచ్చిన సందర్భంగా కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు డివిజన్ అధ్యక్షులు కొత్త వెంకటేశ్, నాయకులు షర్మిలా జాదవ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



బోరబండలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

తల్లీపిల్లల అదృశ్యం



అదృశ్యమైన తల్లీపిల్లలు

బర్కత్‌పుర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ముగ్గురు పిల్లలతోసహా తల్లి అదృశ్యమైంది. చిక్కడపల్లికి చెందిన సునీత (39)కు సాయికృష్ణతో వివాహమైంది. వీరికి ముగ్గురు పిల్లలు మౌనిష్ (7), త్రిలోచన్(9), చైత్ర(11). సునీత భర్తతో గొడవపడి గతంలో పుట్టింటికి వెళ్లగా తల్లిదండ్రులు సర్దిచెప్పి పంపించారు. మళ్లీ గొడవపడి గాంధీనగర్ లంకలో ఉంటున్న తమ్ముడి ఇంటికి వెళ్లింది. ఈనెల 9వ తేదీన ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పిల్లలను తీసుకొని కనిపించకుండా పోయింది. వారి ఆచూకీ లభించకపోవడంతో సోదరుడు వినయ్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వృద్ధుడి అదృశ్యం

మియాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ గోకుల్‌ప్లాట్స్‌లో నివాసం ఉండే వెంకట్‌రావు(65) సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడి కోసం చుట్టుపక్కల, తెలిసిన వారి ఇళ్లల్లో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

దుండిగల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సూరారం ప్రాంతంలోని జ్యోతి మిల్క్ కంపెనీ వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది. స్థానికులు దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు. దుండిగల్ సీఐ శంకరయ్య సిబ్బందితో వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. 25 నుంచి 35 సంవత్సరాలు గల గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెంది ఉంటాడని సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఎగిసిపడుతున్న మంటలు

హోల్‌సేల్ కిరాణా షాపులో అగ్నిప్రమాదం

రూ.50 లక్షల విలువైన ఆస్తినష్టం

రాయదుర్గం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గంలోని హోల్‌సేల్ కిరాణాషాపు లో ఉదయం 6 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఫ్రిజ్‌లో షార్ట్‌సర్క్యూట్ ద్వారా చెలరేగిన మంటలకు మూడు షాపుల్లో ఉన్న కిరాణా సామగ్రి కాలిపోయింది. షాపుపై అంతస్తులో నివాసం ఉండే యజమాని కిరణ్ ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫిలింనగర్‌కు చెందిన అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు 50 లక్షల రూపాయల విలువైన ఆస్తి కాలిబూడిదయిందని యజమాని కిరణ్ రాయదుర్గం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆటో నుంచి జారిపడి మహిళ మృతి

పేట్‌బషీరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆటోనుంచి ప్రమాదవశాత్తు ఓ మహిళ జారిపడి మృతి చెందింది. కేపీహెచ్‌పీ నుంచి జగద్గిరిగుట్టకు వెళ్తున్న ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మార్గమధ్యలో న్యూ హరిణిప్రియ బార్ సమీపంలో ప్రమాదవశాత్తు కింద పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతి చెందిన మహిళ వివరాల కోసం ఆరా తీస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

నిజాయితీ చాటుకున్న108 సిబ్బంది



నగదు, వస్తువులు బంధువులకు అప్పగిస్తున్న 108 సిబ్బంది

హైదరాబాద్ సిటీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): స్పృహతప్పి పడిపోయిన ఓ వ్యక్తి విషయంలో 108 సిబ్బంది తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ వ్యక్తి ఎర్రగడ్డ బ్రిడ్జి మీద బైక్ అదుపుతప్పి పడిపోయారు. సమాచారం తెలుసుకున్న అమీర్‌పేట్ 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన తిరుపతయ్యకు చికిత్స అందించడానికి ఆస్పత్రికి తరలించారు. స్పృహలో లేని బాధితుడి వద్ద రూ.68,500 నగదు ఉంది. ఆ నగదును, మొబైల్, బైక్ తాళం చెవిని అతని బంధువులకు నిజాయితీగా అప్పగించి మానవత్వం చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే వృత్తిలో ఉండటమే కాక ఎంతో నిజాయితీగా నగదును అప్పగించిన 108 సిబ్బంది ఎస్.వెంకటేష్, వెంకటరమణను పలువురు అభినందించారు.

జైపాల్‌రెడ్డి కృషి వల్లే మెట్రో మంజూరైంది

● మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నగరానికి మెట్రో రైలు ప్రాజెక్టు మంజూరు చేయించేందుకు మాజీ కేంద్ర మంత్రి, దివంగత నేత జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం నెక్లెస్‌రోడ్డులోని స్ఫూర్తిస్థల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ మెట్రో ప్రాజెక్టుకు అప్పటి కేంద్ర మంత్రిగా వయెబులిటీ గ్యాప్ ఫండింగ్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మెట్రో ప్రాజెక్టులకు స్టాండర్డ్ గేజ్ అవసరమని తాను ఇచ్చిన ప్రజెంటేషన్‌కు మార్గనిర్దేశనం చేశారని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి పట్టుదల కారణంగానే నగరానికి మెట్రో ప్రాజెక్టు మంజూరైందని చెప్పారు.

హిల్స్‌రోడ్లపై ఖరీదైన కారు విన్యాసాలు

● ఎక్స్‌లో పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు

బంజారాహిల్స్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఖరీదైన కారులో హిల్స్‌రోడ్లపై విపరీతమైన శబ్దాలు చేస్తూ ప్రమాదకరంగా డ్రైవింగ్ చేయడంపై నెటిజన్లు ఎక్స్‌లో పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నెల 5న లాంబోరిగిని కారు(టీఎస్ 09 జీడీ 9777)ను డ్రైవర్ హిల్స్ రోడ్లపై పెద్ద శబ్దాలు చేసుకుంటూ ప్రమాదకరంగా నడిపాడు. ఓ నెటిజన్ ఈ కారు వీడియోను తీసి ఎక్స్ వేదిక నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. కారు మాత్రమే నీది... రోడ్డు కాదు అంటూ కామెంట్ చేశాడు. ఈ ట్వీట్‌ను ఆధారంగా చేసుకొని సుమోటోగా కేసు నమోదు చేయాలని పశ్చిమ మండల డీసీపీ జూబ్లీహిల్స్ పోలీసులను ఆదేశించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని కారు నడిపింది ఎవరా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



ఈ కారుపైనే ఎక్స్‌లో ఫిర్యాదు చేసిన నెటిజన్

పబ్ సిబ్బంది రౌడీయిజం

● యువకులపై బీర్ బాటిల్.. కత్తితో దాడి

● ఇద్దరికి తీవ్రమైన గాయాలు

బంజారాహిల్స్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పబ్‌లో పనిచేసే బౌన్సర్లు, డీజే సిబ్బంది రెచ్చిపోయారు. పార్టీకి వచ్చిన ఆరుగురితో వాగ్వాదానికి దిగి బీర్ బాటిల్‌తో దాడి చేశారు. భయపడి పారిపోతున్న యువకులను వెంబడించి మరీ తీవ్రంగా కొట్టారు. ఓ యువకుడిని కత్తితో పొడవటంతో తీవ్రంగా గాయపడ్డాడు. బహదూర్‌పురకు చెందిన షేక్ నవీద్ అలియాస్ షేక్ మసీయుద్దీన్ రియల్ ఎస్టేట్ వ్యాపారి. తన స్నేహితుడు అజార్ జన్మదినం పురస్కరించుకొని అబ్బాజ్, అర్బాజ్ ఖాన్ తదితర ఆరుగురు బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 14 ఆఫ్టర్ 9 పబ్‌కు వెళ్లారు. అజార్ పేరును స్క్రీన్ పై వేయడంతో పాటు పాట ప్లే చేయాలని కోరారు. కానీ, డీజే సిబ్బంది వినిపించుకోలేదు. దీంతో వాదన జరిగింది. అక్కడే ఉన్నకొంతమంది బౌన్సర్లు ఆరుగురిని బయటకు నెట్టేశారు. ఓ బౌన్సర్ బీరు బాటిల్ విసరగా అజార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆరుగురు కలిసి ద్విచక్రవాహనాలపై పబ్ నుంచి కేబీఆర్ పార్కు వైపు వెళ్తుండగా రాంగ్ రూటులో వచ్చిన డీజే సిబ్బంది అడ్డుకున్నారు. ఆరుగురిని తీవ్రంగా కొట్టారు. పబ్ సిబ్బందిలో ఒకరు కత్తితో షేక్ నవీద్ ఛాతిపై పొడిచాడు. తీవ్రంగా గాయపడ్డ నవీద్‌ను, అజార్‌ను ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు పబ్ నిర్వాహకులపై సెక్షన్ 307, 324 ఐపీసీ రెడ్ విత్ 34 కింద కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భార్య ప్రియుడిపై దాడి.. నిందితుడికి రిమాండ్

బోరబండ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): భార్యతో సహజీవనం చేస్తున్న వ్యక్తిపై పెట్రోల్ పోసి చంపేందుకు యత్నించిన వ్యక్తిని బోరబండ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన ఓ వ్యక్తి భార్యతో మూసాపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ చింతకింది విజయ్‌కుమార్(34) కొంత కాలంగా సహజీవనం చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న సదరు మహిళ భర్త ఈ నెల 11న రాత్రి వినయ్‌కుమార్ నివాసముండే కళ్యాణ్ నగర్‌లోని సాయి బాలాజీ అపార్ట్‌మెంట్‌కు వెళ్లి పెట్రోల్ బాటిల్‌తో దాడి చేశాడు. అపార్ట్‌మెంట్ వాసులు అడ్డుకోవడంతో మహిళ భర్త అక్కడి నుంచి పారిపోయాడు. వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బోరబండ ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌ఓ బి.భూపాల్ గౌడ్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

బోరబండ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సిరిసిల్ల ప్రాంతానికి చెందిన సమీర్(36) కొంత కాలంగా బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంజయ్ నగర్‌లో అద్దె ఇంట్లో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. కుటుంబ కలహాలకు ఆర్థిక ఇబ్బందులు తోడవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న బోరబండ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'మాక్సివిజన్' ఆస్పత్రిలో ఆర్మీ సిబ్బందికి ఉచితంగా పరీక్షలు

హైదరాబాద్ సిటీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మాక్సివిజన్ సూపర్ స్పెషాల్టీ కంటి ఆస్పత్రిలో గురువారం నుంచి ఈ నెల 31 వరకు ఆర్మీ సిబ్బందికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. సోమాజిగూడ, అత్తాపూర్, బేగంపేట, మాదాపూర్, కూకట్‌పల్లి, మదీనాగూడ, ఏఎస్‌రావునగర్, దిల్‌సుఖ్‌నగర్, సంతోష్‌నగర్, కొత్తపేట, తార్నాక, వరంగల్, మణికొండ, ఆంధ్రప్రదేశ్‌లోని ఆస్పత్రుల్లో కూడా కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

అతిగా మద్యం తాగి ప్రైవేట్ ఉద్యోగి మృతి

బర్కత్‌పుర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అతిగా మద్యం తాగి ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరి ఖనికి చెందిన మహిపాల్‌రెడ్డి(45) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులో ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగరీత్యా నగరానికి వచ్చాడు. లింగంపల్లి చౌరస్తా వద్ద వైన్‌షాపులో అతిగా మద్యం తాగి కాచిగూడ చప్పల్‌బజార్ ఎస్‌వీఎస్ ఆస్పత్రి ఎదుట రోడ్డుపై పడిపోయాడు. అపస్మారక స్థితికి చేరుకొని చనిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364